తెలంగాణ రాష్ట్ర ఉన్నత మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పిస్తున్న పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు తదితరులు

ఐసెట్ కన్వీనర్ అవినీతిపై విచారణ చేపట్టాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నాగేశ్వర్‌రావు

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 24: ఐసెట్-2024 కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ నరసింహాచారి అవినీతిపై విచారణ చేపట్టి, తక్షణమే అతడిని బాధ్యతల నుంచి తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశాడు. ఈ మేరకు గురువారం మాసబ్‌ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆయన, పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి సుమంత్ మాట్లాడుతూ.. ఐసెట్- 2024 నిర్వహణ కోసం తెలంగాణ ఉన్నత విద్యా మండలి విడుదల చేసిన రూ. 92.76 లక్షల్లో సుమారు రూ. 30 లక్షలకు పైగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇప్పటికే ప్రముఖ దిన పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయన్నారు. ప్రొఫెసర్ నరసింహాచారి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఐసెట్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇతర సెట్‌ల నిర్వహణ తీరుపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్, ఐసెట్ కన్వీనర్‌పై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వీరి వెంట పీడీఎస్‌యూ నాయకులు రుక్మాత్ పాషా, వెంకటేశ్, శివ, పృథ్వీ, పవన్, సమీర్, వేణు, ఇంతియాజ్, మన్మాత్, షరీఫ్, రాజేశ్ తదితరులు ఉన్నారు.

గ్రేటర్ @ 31.2డిగ్రీలు

సిటీబ్యూరో, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో రాత్రి ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గు ముఖం పట్టాయి. దీంతో రాత్రి సమయంలో స్వల్పంగా చలి మొదలైంది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31.2 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20.7 డిగ్రీలు, గాలిలో తేమ 52 శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

పెట్టుబడి, అధిక రాబడి పేరుతో మోసం

రూ.24 కోట్లు వసూలు చేసి..

బిచాణా ఎత్తేసిన కంపెనీ

నలుగురు నిందితులు అరెస్ట్

సిటీబ్యూరో, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): తమ కంపెనీలో పెట్టుబడులు పెడితే ప్రతినెలా అధిక రాబడితో పాటు గంధం చెట్లతో కూడిన 267 చ.గజాల స్థలాన్ని కూడా ఇస్తామంటూ నమ్మించి.. 120 మంది నుంచి రూ.24 కోట్లు వసూలు చేసి మోసం చేసిన స్క్వయర్ అండ్ యార్డ్ ఇన్‌ఫ్రా ప్రై.లిమిటెడ్‌కు చెందిన నలుగురు డైరెక్టర్లను సైబరాబాద్ ఆర్థిక నేర నియంత్రణ విభాగం పోలీసులు అరెస్టు చేశారు. ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ కథనం ప్రకారం.. మూసాపేటకు చెందిన బైర చంద్రశేఖర్, నార్సింగిలోని మై హోమ్స్‌లో నివాసముండే వేములపల్లి జాన్వీ, కూకట్‌పల్లికి చెందిన గరిమెల్ల వెంకట అఖిల్ స్క్వయర్ అండ్ యార్డ్ ఇన్‌ఫ్రా ప్రై.లిమిటెడ్ కంపెనీకి డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. వీరితో మియాపూర్‌కు చెందిన ఏడీ ఎవెన్యూస్ డైరెక్టర్ రెడ్డిపల్లి కృష్ణచైతన్య కలిసి కూకట్‌పల్లిలోని మంజీర ట్రినిటిలో స్క్వయర్ అండ్ యార్డ్ ఇన్‌ఫ్రా కంపెనీ కార్పొరేట్ ఆఫీస్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో.. తమ కంపెనీలో రూ.17 లక్షలు పెట్టుబడిగా పెడితే ప్రతినెలా రూ.30వేలు చొప్పున 100 నెలల వరకు చెల్లించడంతో పాటు మహబూబ్‌నగర్ జిల్లా తిరుమలగిరి గ్రామంలో రెండు గుంటల వ్యవసాయ భూమి (267చ.గ)ని రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని, ఆ స్థలంలో గంధం మొక్కలను సైతం నాటిస్తామని నమ్మబలికారు. అంతేకాకుండా.. 13- 15 ఏండ్ల తరువాత గంధం చెట్లను విక్రయించి, వచ్చిన లాభాల్లో 50 శాతం పెట్టుబడిదారులకు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎంఓయూ కుదుర్చుకోవడంతో పాటు లీజ్ డీడ్, పోస్ట్ డేటెడ్ చెక్కులను సైతం పెట్టుబడిదారులకు అందజేశారు. అనంతరం కొన్ని నెలల పాటు ప్రతి నెలా రూ.30 వేలు చెల్లించడంతో ఇతరులు కూడా ఆకర్షితులై పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టారు. ఈ విధంగా 120 మంది నుంచి రూ.24కోట్లు వసూలు చేసిన సదరు కంపెనీ నిర్వాహకులు.. నెలవారీ చెల్లింపులు చెల్లించకపోవడమే కాకుండా భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేసి, రాత్రికి రాత్రే బిచాణా ఎత్తివేశారు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన అల్లం నాగరాజు తనకు జరిగిన మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఈఓడబ్ల్యూ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో నిందితుల మోసాలు బయటపడ్డాయి. దీంతో గురువారం నలుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. సైబరాబాద్ సీపీ మహంతి ఆదేశాల మేరకు ఈ కేసును ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ జె.వెంకటేశ్వర్లు దర్యాప్తు చేస్తున్నారు.

ఆ ప్రకటనలు నమ్మి మోసపోకండి: డీసీపీ కె.ప్రసాద్

తమ వద్ద పెట్టుబడి పెడితే అధిక రాబడి వస్తుందంటూ చేసే ప్రకటనలు నమ్మి మోసపోవద్దని డీసీపీ కె.ప్రసాద్ సూచించారు. పెట్టుబడి పెట్టాలనుకుంటే ఆ కంపెనీకి ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉన్నదా.? సంబంధిత శాఖల నుంచి అనుమతి ఉన్నదా.? లేదా.? తొలుత పరిశీలించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక రాబడి రావడం అవాస్తవమని అన్నారు. అలాంటి ప్రకటనలు నమ్మవద్దని సూచించారు.

కూతుర్ని వ్యభిచార గృహానికి అమ్మిన తల్లి

జీవితఖైదు విధించిన కోర్టు

రంగారెడ్డి జిల్లా కోర్టులు,అక్టోబర్24(నమస్తే తెలంగాణ): కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతల్లి డబ్బుల కోసం వ్యభిచారకూపానికి కూతుర్ని అమ్మిన పాపానికి బొడిగడ్డ సంధ్య(35)కు యావజ్జీవ కారాగార శిక్ష, రెండు లక్షల తొంబై ఆరు వేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి హరీష తీర్పునిచ్చారు. ప్రత్యేక పీపీ నరేశ్ కుమార్ కథనం ప్రకారం.. ఖమ్మం పట్టణానికి చెందిన సంధ్య భర్త చనిపోయాడు. తన ఇద్దరు కూతుళ్లతో కలిసి ఉంటూ.. హోటల్‌లో పని చేస్తూ వ్యభిచారానికి అలవాటు పడింది. పెద్ద కూతురు పెండ్లి చేసుకుని వెళ్లగా.. మరో నిందితుడైన గోపితో సహజీవనం చేస్తూ.. చిన్న కూతురుతో కలిసి ఉంది. ఈ క్రమంలో తనకు పరిచయమైన మరో నిందితురాలైన ఖమ్మం పట్టణానికి చెందిన కుక్కల ఆశ (25)కు వ్యభిచారం కోసం తన కూతుర్ని రూ. పది వేలకు అమ్మి.. వారానికి రూ. రెండు వేలు చెల్లించాలనే షరతు విధించింది. బాలికకు ఇష్టం లేకపోవడంతో కొట్టి బలవంతగా వ్యభిచార కూపంలోకి ఆశ, ఆమె భర్త విజయ్ దింపారు. వీరి వేధింపులు భరించలేని బాలిక 2022, నవంబర్ నెలలో ఖమ్మం నుంచి తప్పించుకుని కుంట్లూరులోని తన సోదరి ఇంటికి చేరుకుంది. దీంతో నిందితురాలైన ఆశ, ఆమె భర్త కుంట్లూరుకు వచ్చి బాలికను బెదిరించారు. దీంతో బాలిక హయత్‌నగర్ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులైన కుక్కల ఆశ, సంధ్యను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇతర నిందితులైన విజయ్, గోపి పోలీసులకు దొరకలేదు. విచారణ అనంతరం నిందితులపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా.. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితురాలైన సంధ్యకు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ప్రథమ ముద్దాయిగా ఉన్న ఆశ ఈ రోజు కోర్టుకు హాజరుకాకపోవడంతో న్యాయస్థానం వారెంట్ జారీ చేసింది.



మాట్లాడుతున్న ముత్యాలమ్మ ఆలయం వద్ద లాఠీచార్జికి గురైన బాధితులు

హెచ్చార్సీని ఆశ్రయించిన..

ముత్యాలమ్మ ఆలయం వద్ద లాఠీచార్జికి గురైన బాధితులు

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 24: సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం వద్ద అకారణంగా తమపై లాఠీచార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు వెంకటేశ్, సాయిలు గురువారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశారు. అనంతరం వారు హెచ్చార్సీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సికిం ద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయంలోని అమ్మవారి విగ్రహంపై దాడి జరిగిందని, విషయం తెలియగానే ఆలయం వద్దకు వెళ్లినట్టు చెప్పారు. శాంతియుతంగా ధర్నాలో పాల్గొన్న తమపై పోలీసులు కావాలనే దాడి చేశారని తెలిపారు. లాఠీచార్జి చేసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలన్నారు.

పీఎస్ ఆవరణలో మొక్కలు నాటుతున్న సీపీ తదితరులు

దుండిగల్ పీఎస్‌లో..

సీపీ అవినాశ్ మహంతి ఆకస్మిక తనిఖీలు

దుండిగల్, అక్టోబర్ 24: సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి గురువారం ఆకస్మికంగా దుండిగల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి, తనిఖీలు నిర్వహించారు. పీఎస్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఇటీవల పీఎస్ పరిధిలోని భౌరంపేటలో ఓ దుర్మార్గుడు నాలుగేండ్ల వయసున్న దళిత బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ సమయంలోనే సీపీ ఆకస్మిక పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

సైరన్ల తొలగింపు.. స్పెషల్ డ్రైవ్

జూబ్లీహిల్స్‌లో 21 వాహనదారులపై కేసులు

బంజారాహిల్స్, అక్టోబర్ 24: వాహనాలకు అక్రమంగా సైరన్లు పెట్టుకుని తిరిగేవారిని గుర్తించి, వాటిని తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ గురువారం కూడా కొనసాగింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వీఐపీ వాహనాలకు పెట్టుకున్న సైరన్లను తొలగించడంతో పాటు కేసులు నమోదు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం ఎమ్మెల్యే కుటుంబానికి చెందిన కారు, కందుకూరు మాజీ ఎమ్మెల్యేకు చెందిన కార్లతో సహా జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 22 వాహనాల సైర్లను తొలగించారు. బంజారాహిల్స్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 9 వాహనాలకు సైరన్లు తొలగించి కేసులు నమోదు చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ చాలా మంది ఇష్టారాజ్యంగా సైరన్లు ఏర్పాటు చేసుకొని రోడ్లపై తిరగడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ పేర్కొన్నారు.

అమెజాన్‌లో ల్యాప్‌టాప్ బుకింగ్ ప్రత్యక్షమైన రాయి.. పోలీసులకు ఫిర్యాదు

దుండిగల్, అక్టోబర్ 24: ఆన్‌లైన్‌లో ల్యాప్‌టాప్ కొనుగోలు చేసిన వినియోగదారుడికి సదరు సంస్థ షాక్ ఇచ్చింది. తనకు వచ్చిన పార్సిల్‌ను చూసిన వినియోగదారుడు ఒక్కసారిగా కంగు తిన్నాడు. దీంతో తాను మోసపోయానని తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుండిగల్ పోలీసుల కథనం ప్రకారం.. దుండిగల్ గ్రామానికి చెందిన బి.ప్రణయ్ ఈ నెల 21న అమెజాన్‌లో ఆన్‌లైన్ వేదికగా ల్యాప్‌టాప్ బుక్ చేశాడు. ఇందుకు సంబంధించిన మొత్తం రూ.47వేలు ముందుగానే ఆన్‌లైన్‌లో చెల్లించాడు. కాగా ప్రణయ్‌కు గురువారం అమెజాన్ నుంచి పార్సిల్ వచ్చింది. ల్యాప్‌టాప్ వచ్చిందన్న సంతోషంతో ప్యాకింగ్ విప్పి చూడగా.. పాత కీ బోర్డుతో పాటు ఒక నాపరాయి దర్శనమిచ్చింది. కంగు తిన్న వినియోగదారుడు తాను మోసపోయానని గ్రహించి దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే, తగిన ఆధారాలతో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలంటూ దుండిగల్ పోలీసులు సూచించినట్టు బాధితుడు వాపోయాడు.

ఐదు వందల కోసం మహిళ హత్య

నిందితుడికి యావజ్జీవ శిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): ఒంటరిగా ఉన్న మహిళకు మద్యం ఆశ చూపి.. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి హత్య చేసిన నిందితుడు షేక్ బడే మియా అలియాస్ రఫీక్ (24)కు జీవితఖైదు, రూ. పదివేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి హరీష తీర్పునిచ్చింది. అదనపు పీపీ శోభారాణి కథనం ప్రకారం.. హయత్‌నగర్‌లోని ఓ వైన్స్ షాపు ముందు ఒంటరిగా డబ్బులతో ఉన్న మహిళను గమనించిన నిందితుడు షేక్ బడే మియా ఆమె దగ్గర ఉన్న రూ.500 తీసుకోవాలని పథకం పన్నాడు. మద్యం తాగిస్తానని ఆశ చూపి ఆమెను ఆటోలో ఓఆర్ఆర్ సమీపానికి తీసుకువెళ్లాడు. అక్కడ మద్యం తాగించి.. ఆమె వద్ద ఉన్న డబ్బులను ఇవ్వాలని కోరగా నిరాకరించింది. దీంతో నిందితుడు రాయితో తలపై కొట్టి హత్య చేసి పారిపోయాడు. మరుసటి రోజు స్థానికులు గమనించి అబ్దుల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్ తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా.. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

వృద్ధుడిని డిజిటల్ అరెస్ట్ చేసి..

రూ.24 లక్షలు కాజేసిన సైబర్‌చీటర్స్

సిటీబ్యూరో, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): మేం ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నాం.. మీ ఫోన్‌కు మనీలాండరింగ్ కేసుతో సంబంధం ఉన్నది.. ముంబై సీబీఐ నుంచి మాట్లాడుతున్నాం.. అంటూ సైబర్‌నేరగాళ్లు ఓ వృద్ధుడిని డిజిటల్ అరెస్ట్ చేసి, రూ. 24 లక్షలు కాజేశారు. మేము సీబీఐ అధికారులమంటూ వీడియో కాల్‌లో మాట్లాడిన నేరగాళ్లు.. ముంబై క్రైమ్ బ్రాంచ్, సీబీఐ అధికారులతో పేరుతో బాధితుడిని బెదిరించారు. అరెస్ట్ చేస్తున్నామని బెదిరించి.. నకిలీ వారెంట్‌ను కూడా చూపించారు. మీరు మనీలాండరింగ్‌లో నిందితులుగా ఉన్నారు.. అరెస్ట్ చేయాల్సి ఉంటుంది.. అంటూ బెదిరించి బాధితుడి వద్ద నుంచి నిందితులు తమ ఖాతాల్లోకి నగదు బదిలీ చేయించుకున్నారు. ఈ మేరకు బాధితుడు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అత్తాపూర్‌లో బాలుడి కిడ్నాప్‌నకు యత్నం



బండ్లగూడ, అక్టోబర్ 24: రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్‌గూడలో ఓ బాలుడిని కిడ్నాప్ చేసేందుకు విఫల యత్నం చేశారు. బాలుడి అరుపులు విన్న స్థానికులు నిందితుడిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం.. కార్వాన్ ప్రాంతానికి చెందిన ఎల్లయ్య(25) పాతనేరస్తుడు. హైదర్‌గూడ ప్రాంతానికి చెందిన మనోజ్ కుమారుడు స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటున్నాడు. గురువారం సాయంత్రం ఆ బాలుడు స్కూల్ నుంచి ఇంటికి సైకిల్‌పై వెళ్తున్నారు. జనప్రియ వద్దకు రాగానే బాలుడు రాగానే నిందితుడు ఎల్లయ్య భయభ్రాంతులకు గురిచేసి, సైకిల్‌పై బలవంతంగా తీసుకువెళ్లేందుకు ప్రయత్నించాడు. బాలుడు అరవడంతో స్థానికులు గమనించి బాలుడి వద్దకు చేరుకొని ఎల్లయ్యను ప్రశ్నించారు. పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో బాలుడిని కిడ్నాప్ చేయాలనుకున్న విషయాన్ని బయటపెట్టాడు. దీంతో స్థానికులు ఎల్లయ్యను స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేసిన తర్వాత పోలీసులకు అప్పగించారు. నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడని, పాతనేరస్తుడని, అతడిపై కేసులు కూడా ఉన్నాయని పోలీసులు తెలిపారు.

వ్యభిచార అడ్డాగా కూకట్‌పల్లి

స్థానిక ఓయో హోటళ్ల నిర్వాహకులతో పోలీసుల దోస్తీ

రంగంలోకి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్

31 మంది మహిళలు, నలుగురు ట్రాన్స్‌జెండర్లు పట్టివేత

సిటీబ్యూరో, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీలోని కొన్ని ప్రాంతాలు వ్యభిచార కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. సాయంత్రం కాగానే.. ముఖ్యంగా కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్, భాగ్యనగర్ బస్టాప్ తదితర ప్రాంతాల్లో కొందరు మహిళలు యథేచ్ఛగా వీధుల్లోకి వచ్చి విటులను ఆకర్శిస్తున్నారు. అంతేకాకుండా.. విటులను వారే స్వయంగా పరిసర ప్రాంతాల్లో ఉన్న కొన్ని ఓయో రూమ్స్, హోటళ్లకు తీసుకెళ్లి వారిని సంతోషపెడుతున్నారు. గత కొంత కాలంగా జరుగుతున్న ఈ వ్యభిచార దందాతో ఆ ప్రాంతాల్లో తిరిగే సాధారణ మహిళలు ఇబ్బంది పడుతున్నారు. ఈ వ్యవహారంపై కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున ప్రచారం కావడంతో విషయాన్ని గ్రహించిన ఉన్నతాధికారులు ఎట్టకేలకు స్పందించి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్(ఎహెచ్‌టీయూ) బృందాలను రంగంలోకి దించారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి షీ- టీమ్స్, స్థానిక కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీసులు, ఏహెచ్‌టీయూ బృందాలు కలిసి వ్యభిచారం నిర్వహిస్తున్న 31 మంది మహిళలు, నలుగురు ట్రాన్స్‌జెండర్లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కూకట్‌పల్లి తాసీల్దార్ ఎదుట హాజరుపర్చి, బైండోవర్ చేశారు. అనంతరం నోటీసులు జారీ చేసి విడుదల చేశారు. ఈ మేరకు కూకట్‌పల్లి ఠాణాలో నాలుగు కేసులు, కేపీహెచ్‌బీ ఠాణాలో ఒక కేసు నమోదు చేశారు. అయితే, ఇటీవలే ఈ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి వ్యభిచారం నిర్వహిస్తున్న 22 మంది మహిళలను పట్టుకోవడంతో పాటు కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ ఠాణాలలో కేసులు కూడా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా.. కొందరు పోలీసులు, స్థానిక ఓయో రూమ్స్, హోటళ్ల నిర్వాహకులు, వ్యభిచార ముఠాలు ఒప్పందాలు కుదుర్చుకోవడం వల్లే వ్యభిచార కార్యకలాపాలు బహిరంగంగా జరుగుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి..

మరొకరికి గాయాలు

శామీర్‌పేట, అక్టోబర్ 24: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం.. అల్వాల్ బొల్లారం ప్రాంతానికి చెందిన బ్రహ్మయ్య(44), నర్సింహులు ద్విచక్రవాహనంపై నగరంలోని బొల్లారం నుంచి బాబాగూడ వైపు వస్తున్నారు. బాబాగూడ శివారు ప్రాంతంలో వాహనం అదుపుతప్పి స్తంభానికి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బ్రహ్మయ్యకు ఛాతి భాగంలో బలంగా దెబ్బ తగిలింది. నర్సింహులుకు కూడా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే బ్రహ్మయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

గడువు ముగిసిన పటాకులు సీజ్

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 24: కేపీహెచ్‌బీ కాలనీలో గడువు ముగిసిన పటాకులు (ఫైర్ క్రాకర్స్) విక్రయిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసుల కథనం ప్రకారం.. హైదర్‌నగర్‌లోని మెట్రో పిల్లర్ నం. 658 వద్ద దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ క్రాకర్స్‌లో గడువు ముగిసిన పటాకులు (క్రాకర్స్) నిల్వ ఉంచారనే సమాచారంతో పోలీసులు తనిఖీలు చేశారు. అక్కడ గడువు ముగిసిన పటాకులను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా మూసాపేటకు చెందిన ముఖేశ్ అగర్వాల్ (51) బేగంబజార్ నుంచి గడువు ముగిసిన పటాకులు తీసుకొచ్చి విక్రయించేందుకు సిద్ధమయ్యాడు. తనిఖీలు చేపట్టిన పోలీసులు ఆ దుకాణంలో నుంచి రూ.1,71,407 విలువజేసే గడువు ముగిసిన పటాకులను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సైబర్‌నేరాల నివారణలో..

బ్యాంకు అధికారుల పాత్ర కీలకం

ట్రేడింగ్, ఫెడెక్స్ కొరియర్ వంటి మోసాల అడ్డుకట్టకు అవకాశం

నల్లకుంట ఐసీఐసీఐ బ్యాంక్ ఘటనే స్ఫూర్తి అంటున్న ప్రజలు

సిటీబ్యూరో, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరాలను అదుపు చేయడంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాత్ర కీలకంగా మారింది. కొందరు సైబర్‌నేరగాళ్ల వేధింపులతో భయపడిన బాధితులు భారీగా డబ్బులు డిపాజిట్ చేస్తుండగా, మరికొందరు అధిక లాభాలు వస్తాయన్న అత్యాశకు పోయి నేరగాళ్ల సూచనతో భారీ ఎత్తున డబ్బులు డిపాజిట్ చేస్తున్నారు. ఇలా ఫెడెక్స్, డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్‌లతో బాధితులు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి ప్రతిరోజూ కోట్ల రూపాయలు మోసపోతున్నారు. ఇలా అమాయకంగా మోసపోయే వారిలో అవగాహన తెచ్చేందుకు సైబర్‌క్రైమ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయితే, ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడంలేదు. దీంతో ఇప్పుడు బ్యాంకు అధికారుల పాత్ర కీలకంగా మారింది. ఇటీవల నల్లకుంటలోని ఐసీఐసీఐ బ్యాంకుకు రెండు వేర్వేరు ఘటనల్లో బాధితులు రూ. 20 లక్షల వరకు డిపాజిట్ చేసేందుకు వచ్చారు. బ్యాంకు డిప్యూటీ మేనేజర్ సలేహా బేగం.. డిపాజిట్ చేస్తున్న వారిని ఆపి.. ఎందుకు అంత డబ్బు డిపాజిట్ చేస్తున్నారు.. అని ఆరా తీసింది. బాధితులు చెప్పిన సమాధానంతో వెంటనే వారిని అప్రమత్తం చేసి డిపాజిట్ చేయకుండా అడ్డుకున్నది. ఆమెను సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సైతం ప్రశంసించారు.

మోసగాళ్ల చేతికి చిక్కకుండా బయటపడ్డారు..

☞ వారాసిగూడకు చెందిన శ్రీనివాస్ ట్రేడింగ్ ఫ్రాడ్‌లో చిక్కుకున్నాడు. అతడు నల్లకుంటలోని ఐసీఐసీఐ బ్యాంకులో రూ. 9 లక్షలు డిపాజిట్ చేయడంతో డిప్యూటీ మేనేజర్‌కు అనుమానం వచ్చింది. వెంటనే సైబర్‌క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ ఫిరోజ్‌కు సమాచారమివ్వడంతో ఆయన బాధితుడితో మాట్లాడాడు. బాధితుడు ఇది వరకే రూ. 3 లక్షలు డిపాజిట్ చేసినట్లు తెలిపాడు. వెంటనే సైబర్‌క్రైమ్‌లో ఫిర్యాదు చేయాలని, మిగతా సొమ్మును డిపాజిట్ చేయవద్దంటూ అతడిని మరింత మోసపోకుండా ఆపారు.

☞ నవీన్‌కుమార్ డిజిటల్ అరెస్ట్ మోసంలో చిక్కుకున్నాడు. మోసగాళ్ల చేతిలో చిక్కుకున్న బాధితుడు ఐసీఐసీఐ బ్యాంకులో రూ. 11.50 లక్షలు డిపాజిట్ చేసేందుకు వచ్చాడు. అతడిని గమనించిన డిప్యూటీ మేనేజర్.. అతడు భయంతో ఉన్నట్లు గుర్తించింది. వెంటనే హెడ్ కానిస్టేబుల్‌కు సమాచారమిచ్చింది. ఆయన బాధితుడితో మాట్లాడి.. సార్ మేము హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులం, మిమ్మల్ని మనీలాండరింగ్ జరిగిందంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్న వాళ్లంతా నకిలీ పోలీసులు.. భయపడకండి.. మేము మీ వెంట ఉన్నాం.. మీరు మాత్రం బ్యాంకు ఖాతాల్లో డబ్బులు డిపాజిట్ చేయవద్దంటూ కౌన్సెలింగ్ నిర్వహించడంతో బాధితుడు తేరుకొని సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అదే స్ఫూర్తి కొనసాగిస్తే..!

బ్యాంకు అధికారులు, సిబ్బంది నగదు ఎక్కువగా డిపాజిట్ చేస్తున్న వారిని, ఆర్టీజీఎస్, ఆన్‌లైన్ బదిలీలు ఎక్కువగా చేస్తున్న వారిని గుర్తించి అప్రమత్తం చేస్తే చాలా వరకు నేరాలు తగ్గుతాయి. బ్యాంకు అధికారులు అప్రమత్తం చేయడంతో బాధితులు డిపాజిట్ చేసే అవకాశం ఉండదు. బాధితులు భయపడకుండా విషయాన్ని కుటుంబ సభ్యులతో చెప్పాలి. బ్యాంకు అధికారులు, పోలీసులు ఈ విషయంపై దృష్టి సారించాలని, భారీ మోసాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టెర్మిట్: 10 సం||ల గ్యారంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8686101598. NT-335089

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

INSURANCE

★Become an Life Insurance Advisor with TATA-AIA. Work from anywhere 100% Digitally. Unlimited Income, Growth & International Trips Every Month. Part Time / Full Time. Call / WhatsApp: 9505931826. NT-338861

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

★దసరా/దీపావళి స్పెషల్ ఆఫర్: శ్రీశైలం హైవే మెయిన్ రోడ్‌లో కందుకూర్ దగ్గర HMDA అప్రూవల్ లేఔట్ ఓపెన్ ప్లాట్లు & All Devp. విల్లాస్ కలవు. పోచారం దగ్గర HMDA లేఔట్. Ph: 7095344396. NT-335076

★నాగార్జున సాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం. రూ. 8990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం. 9990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729. NT-339360

WANTED



★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511. NT-339356

PLOT FOR SALE

◆ నాగార్జునసాగర్ రోడ్ యాచారం
◆ శ్రీశైలం హైవే కడ్తాల్
HMDA & DTCP ఓపెన్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ బిజినెస్ (M/F) కావలెను
SREEJA DEVELOPERS
Behind Raghavendra Hotel, Vanasthalipuram, Hyd.
9440919381
9700363377

WANTED

★ప్రైవేట్ ఆఫీసులలో, షాపింగ్ మాల్స్‌లలో, వివిధ సంస్థలు మరియు కంపెనీలలో పని చేయుటకు కనీసం టెన్త్/ఇంటర్/ఏదైనా డిగ్రీ (పాస్/ఫెయిల్) అయిన ఆసక్తిగల అభ్యర్థులు (M/F) కావలెను. Cell: 9100479493. NT-335099

★స్త్రీ/ పు||లు సెక్యూరిటీ గార్డ్స్, ASO, Qly: 10th- డిగ్రీ, 8 గం||లు, జీతం: 18 to 30 వేలు, Ex సర్వీస్‌మెన్ 8గం||లు, జీతం: DGR పేమెంట్, హౌస్ కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-336739

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ 50 వేల వరకు. ఇన్సెంటివ్+ అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-339359

పూజారి కావలెను

★గచ్చిబౌలి - జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి - చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో పూజలు చేయుటకు పూజారి కావలెను. ఆసక్తి ఉన్నవారు క్రింది నెంబర్‌కు కాల్ చేయండి: 9492281157. NT-335098

WANTED INVESTORS

★Good Opportunity, Monthly Income: Invites Good Investors for Group of Educational Institutions, Hyd. 8639364374. NT-98822

CHANGE OF NAME

★I, GANGARAPU PAVITRA W/O BALASWAMY GANGARAPU R/o. H No 1-36, Govindapuram, Addagudur, Mothkur, Yadadri Bhuvanagiri District, Telangana, 508277.Changed my name as "POLISETTY PAVITRA". NT-335856

★I Vanka Anandaswarup S/o. Vanka Suryanarayana R/o. H.No. 2-2-18/46, D.D Colony, 404, Bagh Amberpet, Hyderabad-500013 have changed my name to Vanka Anand Swarup. NT-38716

★I Neelam Kumari W/o. Devendra Kumar Singh R/o. Flat no. 203, jaya Residency, Venkatram Nagar, Suraram, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana State- 500055. have changed my name to Neelam Singh. NT-28788

★I, BHAVYA DOSHI alias BHAVYA DUGAR, W/o: SOURABH JAIN, R/o: F-402, AKSHAY AVENUE, OPP CIVIL COURT, WEST MARREDPALLY SECUNDERBAD- 500026, Telangana, have changed my name as RAKSHITHA JAIN. NT-335184

CHANGE OF NAME

★I, K. Akshitha D/o. Kongari Narender R/o. Flat no. 111, Block B, Shantasriram Apartments, satellite township, petbasheerabad, Hyderabad - 67. Have changed my name from K. Akshitha to Kongari Akshitha for all puposes NT-336738

LOST

★I, UMA DAS D/o PISI DAS, Permanent R/o. Shilong-Shella, East Khasi Hills, Meghalaya-793108. Presently R/o. H.No: 8-5-140/62/8, Durga Nagar, Mailardevpally, RJNR, R.R. Dist, T.S-500005. That I lost my Original Passport INDIAN PASSPORT bearing No. S4890632, Issued on Dated: 27-03-2019, Valid upto Dated: 26-03-2029, Lost on Dt: 05-10-2024, at Mailardevpally, RJNR, If any found please Call: 8257940385 NT-339004]

I, ASHWANI KUMAR S/o ADITYA KUMAR SHARMA R/o B 407, Aparna Sarovar Zenith, Nallagandla, Serlingampally Hyd-019, T.S. I Lost my original Passport with number Y9662022 & expired passport with number L1955101, In my residence while relocating from Bengaluru to Hyd. If anybody finds, Pls call: 9741724977. NT-339004]

★I, NIDRA KISHOR, S/o. NIDRA SATYANARAYANA, R/o. P.No-17, SandeepNivas, Friends Colony, Puppalaguda, Manikonda, R.R. Dist-89. lost my Original Passport No. (Z4199369), while Traveling from Manikonda To Narsingi. if Anyone found Pls Cont: 6303138813 NT-Srinivas goud

★I, M.SURYANARAYANA RAJU S/o: KRISHNAM RAJU R/o: Flat no: 401, Exotica Grand, Shilpaenclave, Chandanagar. I have Lost my Original Health Card, HCU Pension ID Card No: 1323. while I was visiting to Health centre in University Campus. if anyone found call: 9949438566 NT-334844

★I, Mohammad Sameer S/o. Mohammad Zubeer R/o. H.No. 30-150/37 Shafi Nagar Moula Ali, Hyderabad- 500056. lost my passport, number P7475664 While travelling from Shafi Nagar to Moula Ali kaman. If Found Pls Call: 9052472180 NT-335856

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205